

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

## రెండో రోజు భక్తుల రద్దీకి తగిన ఏర్పాట్లతో కార్పొరేషన్ సేవలు



**నెల్లూరు కార్పొరేషన్,జూలై30, ప్రభాతవార్త** నెల్లూరు బారా షాహీద్ దర్గా రొట్టెల పండుగకు విచ్చేస్తున్న లక్షలాది మంది భక్తుల అవసరాలకు తగిన రీతిలో అన్ని ఏర్పాట్లను కార్పొరేషన్ ఆధ్వర్యంలో పటిష్టంగా సిద్ధం చేశామని నగర పాలక సంస్థ కమీషనర్ వికాస్ మర్మత్ తెలియజేశారు. దర్గాలో రెండో రోజు జరుగుతున్న రొట్టెల పండుగ నిర్వహణను జాయింట్ కలెక్టర్ కూర్మనాథ్‌తో కలిసి కమీషనర్ ఆదివారం పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ నేటి అర్ధరాత్రి పవిత్ర గ్రంథం కార్యక్రమం ఉన్నందున దర్గాకు విచ్చేసే భక్తులు సంఖ్య విపరీతంగా పెరగనుందని అంచనా వేస్తున్నామని తెలిపారు. పెరగనున్న భక్తుల సంఖ్యకు అనుగుణంగా అవసరమైన పారిశుధ్య నిర్వహణ పనులు, వసతుల కల్పన తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించామని స్పష్టం చేశారు. రానున్న రోజుల్లో సుమారు లక్షలాది మంది భక్తులు బారా షాహీద్ దర్గాలో రొట్టెల పండుగకు హాజరవుతారని అంచనా వేస్తున్నామని, అందుకు తగ్గట్టుగా అన్ని ఏర్పాట్లను నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో పర్యవేక్షిస్తున్నామని కమీషనర్ వెల్లడించారు. అదే విధంగా రొట్టెల పండుగ సందర్భంగా యువతలో సేవా దృక్పథం పెంపొందించే దిశగా నగరపాలక సంస్థ కార్యాలయంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరానికి అనూహ్య స్పందన లభించిందని, నగర ప్రజలు కూడా రక్తదాన శిబిరంలో స్వచ్ఛందంగా పాల్గొని ఆదర్శంగా నిలవాలని కమీషనర్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ అన్ని విభాగాల ఉన్నతాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## కోట్ల రూపాయలతో రూరల్ అభివృద్ధి



**నెల్లూరు సిటీ, జూలై30, ప్రభాతవార్త** రాజకీయాలకు అతీతంగా కోట్ల రూపాయల నిధులతో రూరల్‌లో సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నామని నెల్లూరు ఎంపీ, రూరల్ నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఆదాల ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. 26,28వ డివిజన్‌లలో అభివృద్ధి పనులకు డివిజన్ ఇన్‌ఛార్జిలు మదన్‌మోహన్‌రెడిడ, పుల్లూరు చంద్రమౌళి, రొంపిచర్ల సుబ్బారెడ్డిల ఆధ్వర్యంలో శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ 28వ డివిజన్‌లో రూ.1.20కోట్లతో, 26వ డివిజన్‌లో ఒక కోటితో పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. ఒక్కో డివిజన్‌లో మూడున్నర నుంచి నాలుగు కోట్ల రూపాయల వరకు అభివృద్ధి పనులు చేసినట్లు తెలిపారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి రూరల్ నియోజకవర్గానికి రూ.20కోట్లు కేటాయించారని ఎంపీ నిధుల నుంచి రూ.10కోట్ల రూపాయలు ఖర్చు పెట్టనున్నట్లు తెలిపారు. అభివృద్ధి పనులు జరుగుతూ ఉంటే ప్రతిపక్షాలు విమర్శలు చేయడం అర్ధరహితమని అన్నారు. సచివాలయ వ్యవస్థ ఈరాష్ట్రానికి ప్రత్యేకమని గుర్తు చేశారు. రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తున్న సీఎం జగన్‌మోహన్‌రెడ్డిని, తమను ఆశీర్వదించాలని స్థానికులను కోరారు. ఈ కార్యక్రమంలో విజయ డెయిరి ఛైర్మన్ రంగారెడ్డి, కార్పొరేటర్లు మూలే విజయభాస్కర్‌రెడ్డి, నాగరాజు, సత్తార్, నూనె మల్లిఖార్జున యాదవ్, వైసీపీ నేతలు మదన్‌మోహన్‌రెడ్డి, చంద్రమౌళి, హరిబాబు యాదవ్, పాముల హరి, పెంచల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నేడు కలెక్టరేట్‌లో జగనన్నకు చెబుదాం(స్పందన)రద్దు

**నెల్లూరు అర్బన్, జూలై30, ప్రభాతవార్త** ఈనెల 31వ తేదీ సోమవారం కలెక్టరేట్‌లో ఆర్డీఓ కార్యాలయంలో జరిగే జగనన్నకు చెబుదా (స్పందన) రద్దు అయిందని, జిల్లాఅధికారులు రొట్టెల పండుగ విధి నిర్వహణలో ఉండటం వల్ల జగనన్నకు చెబుదాం కార్యక్రమం రద్దు చేసినట్లు కలెక్టర్ కార్యాలయం అధికారులు తెలిపారు. జిల్లా కేంద్రం మినహా మిగిలిన అన్ని మండల, డివిజన్‌కార్యాలయాల్లో జగనన్నకు చెబుదాం యధావిధిగా జరుగుతుందని ఒక ప్రకటనలో తెలిపారు.

## వైభవంగా ఆదూరమ్మ పొంగళ్ళు



**చేజర్ల,జులై30ప్రభాతవార్త**: చేజర్ల మండలం ఆదూరుపల్లి గ్రామ దేవత ఆదూరమ్మతల్లి పొంగళ్ళు ఆదివారం ఘనంగా జరిగాయి. గ్రామస్తులంతా కలసి ఏడాదికోసారి అమ్మవారికి పొంగళ్ళు పెట్టడం ఆనవాయితీ. పాడిపంటలతో తులతూగాలని, పశుసంపద వృద్ధి చెందాలని , వ్యాధులు సోకకుండా ఉండాలని ప్రతి ఏటా పొంగళ్ళు పెట్టడం ఇక్కడి ఆనవాయితీ. ఇందులో భాగంగా ఆదివారం గ్రామస్తులంతా కలసి గ్రామ శివార్లలో ఉన్న అమ్మవారి గుడికి పొంగళ్ళు తీసుకెళ్ళారు. కావిళ్ళలో పొంగళ్ళుపెట్టి తీసుకెళ్ళడం ఇక్కడి సాంప్రదాయం. బాణాసంచా మోతలు, తప్పెట్లు, కొమ్ముల వాయిధ్యాల నడుమ అంగరంగవైభవంగా పెద్ద ఎత్తున భక్తులతో కలసి అమ్మవారి గుడికి చేరుకొని అక్కడ పొంగళ్ళు పెట్టి అమ్మవారికి నైవేధ్యాలు సమర్పిస్తారు. భక్తుల కోరిన కోర్కెలు తీరుతుండడంతో అందరూ కలసి వైభవంగా పొంగళ్ళు పెట్టుకుంటారు. బంధుమిత్రులతో కలసి విందును ఆరగిస్తారు. గ్రామంలో నుంచి ఉద్యోగ, వ్యాపార రీత్యా ఇతర ప్రాంతాలకు వెళ్ళిన వారు సైతం ఏడాదికోసారి జరిగే పొంగళ్ళ కార్యక్రమానికి హాజరవుతారు. ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి ఆదివారం అమ్మవారిని దర్శించుకున్నారు. పూజారి అమ్మవారి తీర్థప్రసాదాలను ఎమ్మెల్యేకి అందజేశారు. మర్యాదపూర్వకంగా దుశ్శాలువాతో , పూలమాలలతో సాదరంగా ఎమ్మెల్యేకి స్వాగతం పలికారు.మొక్కులు తీర్చుకునే భక్తులు రకరకాల ప్రసాదాలను భక్తులకు పంచిపెట్టారు.

## వెండి నందిసేవపై కామాక్షితాయి



**బుచ్చి జులై 30 ప్రభాతవార్త** పవిత్రపుణ్యక్షేత్రమైన జొన్నవాడలోని శ్రీమల్లికార్జునస్వా మి కామాక్షితాయి సన్నిధిలో కోటి కుంకుమార్చన యజ్ఞం పూర్తి అయిన సందర్భంగా శనివారం రాత్రి కామాక్షితాయి అమ్మవారు నందివాహనంపైన ప్రత్యేక పుష్పాలంక రణలో గ్రామోత్స వం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ ఛైర్మన్ పుట్టా సుబ్రమ ణ్యంనాయుడు దంపతులు పాల్గోన్నారు. ఈకార్యక్రమానికి ఉభయకర్తలుగా హైదరా బాద్‌కు చెందిన బండి లక్ష్మీనరసారెడ్డి ,శైలజా దంపతులు వ్యవహారించారు. భక్తులు అమ్మవారిని గ్రామోత్స వంలో దర్శించుకొని తీర్ద ప్రసాదాలు స్వీకరించారు.

## నితిన్ గట్కారికి కృతజ్ఞతలు తెలిపిన బొల్లినేని



**వింజమూరు,జులై30ప్రభాతవార్త:** కేంద్ర రోడ్డు, రవాణా,జాతీయ రహదారుల శాఖామంత్రి నితిన్ గట్కారిని ఉదయగిరి మాజీ శాసనసభ్యులు బొల్లి నేని వెంకటరా మారావు ఆ దివారం నాగపూర్‌లోని మంత్రి నివాసంలో కలిశారు. ఈసందర్భంగా బొల్లి నేని కావలి- సీతారామపురం 167బిజి జాతీ య రహదారి నిర్మాణ పురోగతిని గట్కరికి వివరించారు. రహదారి నిర్మాణం పూర్తయితే ఉదయగిరి నియోజకవర్గ అభివృద్ధికి తోడ్పాటుగా ఉంటుం దన్నారు. గట్కరి ఉదయగిరి నియోజకవర్గ అభివృద్ధికి తనవంతు సహాయ సహకారాలు అందిస్తామన్నారని బొల్లినేని వెంకటరామా రావుతెలిపారు.



## బారాషాహీద్ దర్గాలో భక్తసంద్రం

బారాషాహీద్ దర్గ రొట్టెల పండగలో రెండోరోజు భక్తులు పోటెత్తారు.

ఆదివారం సెలవురోజు కావడంతో భక్తులు భారీగా తరలివచ్చారు

సుమారు 2 లక్షల మంది భక్తులు వచ్చినట్లు అంచనా

ఫోటోలు: నందా మాల్యాద్రి



## మొక్కుబడిగా కాకుండా.. సమస్యలపై దృష్టి సారించండి



**నెల్లూరు అర్బన్, జూలై30, ప్రభాతవార్త** మొక్కుబడిగా సమావేశానికి వచ్చి వెళ్ళడం కాకుండా సమావేశం దృష్టికి తీసుకొచ్చిన సమస్యలను పరిష్కరించాలని జడ్పీచైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ అధికారులకు సూచించారు. నెల్లూరు రూరల్ మండల ప్రజాపరిషత్ సర్వసభ్య సమావేశం ఆదివారం నిర్వహించారు. ఈసందర్భంగా చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ మాట్లాడుతూ మండల ప్రజాపరిషత్ సర్వసభ్య సమావేశం నంద పొందుపరిచిన అంశాలపై అధికారులు వారి ప్రగతిని తెలపడం జరిగింది.ఎంపీటీసీలు, సర్పంచ్‌లు మీ గ్రామాల్లో అధికారులు తెల్పిన ప్రగతి అంశాలు అన్ని చక్కగా అమలు జరుగుతున్నాయా లేదా ఇంతకు ముందు సమావేశం నంద మీరు తెల్పిన సమస్యలకు పరిష్కా రములు అధికారులు చూపారా, మొక్కుబడిగా సమావేశానికి వచ్చి వెళ్ళడం జరుగుతుందా, ముఖ్యంగా మండల ఇంజనీరింగ్ అధికారులు ఈ రూరల్ మండలానికి మంజూరు చేసిన పనులు నిర్ణీత కాలంలో వెంటనే పూర్తి చేయాలని, ఇతర శాఖల అధికారులు ప్రభుత్వ పథకాల విషయంలో నిర్లక్ష్యం వీడి ప్రజలకు సమస్యల పరిష్కారం వెంటనే తెలియజేయాలని చెప్పారు. ఆగష్టు మాసంలో నాడు-నేడు పనులు సందర్శించడం జరుగుతుందన్నారు. కావున త్వరితగతిన నాణ్యతతో కూడిన పనులు చేయాలన్నారు. లోపాలు ఉన్న యెడల వెంటనే జిల్లా కలెక్టర్‌కు విన్నవించడం జరుగుతుందన్నారు. తహాశీల్దార్ భూములకు సంబంధించిన, ఇతర దృవీకరణ పత్రాలు జారీ చేయు విషయాలపై ప్రజలను పలు మార్లు కార్యాలయం చుట్టూ తిప్పకుండా, తక్షణమే స్పందించి మీ క్రింది అధికారులు సూచనలు పంపి, సత్వర పరిష్కారములు చేయాల్సిందిగా కోరారు. నెల్లూరు రూరల్ మండలంకు గాను జిల్లా పరిషత్ 15వ ఆర్థిక సంఘం నిధులు నుంచి 21 పనులకు గాను రెండు కోట్లా యాభై లక్షల ఇరవై ఐదు వేల రూపాయలను అలాగే సాధారణ నిధుల నుంచి 6 పనులకు, ముప్పై లక్షల రూపాయలను మంజూరే చేయడం జరిగిందన్నారు. నెల్లూరు రూరల్ మండలం జడ్పీటీసీగా, జిల్లా ప్రజాపరిషత్ చైర్‌పర్సన్‌గా, రూరల్ మండల అభివృద్ధికి నా వంతు సహకారాన్ని అందిస్తానని ఆమె తెలియజేశారు. ఎంపీపీ, ఎంపీటీసీ, సర్పంచ్‌లు, ఎంపీడీఓ, తహాశీల్దార్, ఇతర శాఖల మండల అధికారులు, సచివాలయ అధికారులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## పల్లాప్రోలు వాటర్ ప్లాంట్‌కి 10 లక్షలు మంజూరు

**బుచ్చి జులై 30 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాలెం మండలంలో ఇస్కపాళెం పంచాయితీ పరిధిలోని పల్లాపల్లి గ్రామంలో వాటర్‌ప్లాంట్ శిదిలావస్తులో ఉన్నందున కొత్త వాటర్‌ప్లాంట్‌కి జిల్లా కలెక్టర్ నిధుల నుండి 10 లక్షలు మంజూరు చేసినట్లు కోవూరు శాసనసభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి తెలిపారు.బుచ్చిరెడ్డిపాళెంలోని 10,11,14, 15 వ వార్డులో జరిగిన గడపగడపకు కార్యక్రమంలో ఆయన మాట్లాడుతు చంద్రబాబునా యు డు,పవన్‌కళ్యాణ్ మతి భ్రమించి మాట్లాడుతున్నారని విమర్శించారు. జగన్‌మోహన్‌రెడ్డి చేస్తున్న అబివృద్ధి,సంక్షేమపథకాలు చూసి ఓర్వలేక విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. కౌన్సిలర్ కంతా అనంతమ్మ అభ్యర్ధన మేరకు 15 వవార్డుకు సంబందించి సైడ్ డ్రైన్స్‌కి నుడాలో 50 లక్షలు మంజూరు చేయించడం జరిగిందని తెలిపారు.వారం రోజులలో పనులు ప్రారంభించనున్నట్లు తెలిపారు.గడగడపకు కార్యక్రమానికి విశేష స్పందన లభిస్తుందని ఆయన పేర్కొన్నారు. 2024లో కూడా మరోసారి జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి కానున్నట్లు ఆయన స్పష్టం చేశారు.ఈకార్యక్రమంలో మున్సిఫల్ చైర్‌పర్సన్ మోర్ల సుప్రజ,తహసిల్దారు సుదీర్,ఎంపిడిఒ పెంచలశ్యామ్, టౌన్ అద్యక్షులు టంగుటూరు మల్లికార్జునరెడ్డి,మండల పార్టీ అద్యక్షులు చెర్లో సతీష్‌రెడ్డి, వైస్ చైర్‌పర్సన్ కోటంరెడ్డి లలితారెడ్డి,వైస్ చైర్మన్ షేక్ షాహుల్,కౌన్సిల ర్లు చీర్ల ప్రసాద్‌యాదవ్,బెళ్లం మల్లారెడ్డి,షేక్ షకిలాబేగం, కంతా అనంతమ్మ, రాచూరు సత్యనారాయణ,కె.యానాదిరెడ్డి,మోర్ల జయంతి,మోర్ల మురళీ,డాక్టర్ అల్లాబక్ష,పలువురు వైసిపినాయకులు,కార్యకర్తలు పాల్గోన్నారు.



## దేశంలో సంక్షేమాలకు పెద్ద పీఠం వేసింది జగన్మోహన్‌రెడ్డి



**కొడవలూరు జూలై30 ప్రభాతవార్త:** దేశంలో ఏక్కడ లేని విధంగా సంక్షేమాలకు పెద్ద పీఠం వేసింది ఒక్క జగన్మోహన్‌రెడ్డి అని రాజ్యసభ సభ్యులు బీదా మస్తాన్‌రావు వెల్లడించారు. కొడవలూరు మండలం, నార్తురా జుపాలెం గ్రామలోని అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవం డీసీఎమ్మెస్ చైర్మన్ వీరి చలపతిరావు అధ్యక్ష తనాననిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా రాజ్యసభ సభ్యులు బీదా మస్తాన్‌రావు, కోవూరు ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి విచ్చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ప్రసన్న, రాజ్యసభ సభ్యులు బీదా మస్తాన్‌రావు కలసి 18 కోట్ట రూపాయలతో బస్సు షెల్టర్, కమ్యూనిటి హాల్, ఉన్నత పాఠశాలలో డిజిటల్ క్లాస్‌రూమ్, రీడింగ్ రూమ్, సైడ్ డ్రైన్స్, సిమెంట్ రోడ్స్, దేవస్థానం రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా రాజ్యసభ సభ్యులు బీదా మస్తాన్‌రావు మాట్లాడుతూ రాష్ట్రం సంక్షేమమే తప్పా.. అభివృద్ధి శూన్యం అనే ప్రతిపక్షపార్టీ మాటలకు చక్కటి నిదర్శనం, కోవూరు నియోజక వర్గంలోని, నార్త్‌రాజుపాలెంగ్రామంలో జరుగుతున్న అబివృద్ధి పనులు అన్నారు. ఈ కోవూరు నియోజకవర్గ అభివృద్ధికి నాశక్తి వంచన లేకుండా సహకరిస్తానని హామీ ఇచ్చారు. జగన్మోహన్‌రెడ్డి ఆశీర్వాదంతో నేను రాజ్యసభ సభ్యులుగా పదవి దక్కిందని తెలిపారు. ఈ కార్యక్రమానికి ఆహ్వానించిన ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి ,డీసీఎమ్మెస్ చైర్మన్ వీరి చలపతిరావుకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కోవూరు ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల ప్రచారంలో, రాజుపాలెం సెంటర్‌లో, ప్రచారం రథంపై నేను, చలపతిరావు హామీగా రాజుపాలెం రూపురేఖలు మారుస్తాం...అభివృద్ధికి పెద్దపీఠం... వేస్తామని, చేప్పటం జరిగింది తెలిపారు. అయితే ఆమాటకు కట్టుబడి రాజుపాలెం సెంటర్‌లో కోట్ట అభివృద్ధి పనులు చేప్పించామని తెలియజేశారు. వీరి చలపతిరావు అతని తండ్రి వీరి సుబ్రహ్మణ్యం మా కుటుంబ సభ్యులని అని తెలిపారు. చలపతిరావు నిత్యం ప్రజలతో ఉంటూ ప్రజలు కష్టాలు తెలుసుకుంటూ ప్రజలు కోసం శ్రమించే వ్యక్తి అని అన్నారు. ఇటువంటి వారికి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి మూడుసార్లు డీసీఎమ్మెస్ చైర్మన్‌గా పదవుని ఇవ్వటం వలన ముఖ్యమంత్రికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెయజేశారు. పదవి ఇవ్వటం జరిగిందిని తెలిపారు. ఇంకపోతే నాకు తెలిసి చిన్నతనం నుండి కష్టపడి పైకోచ్చున వ్యక్తులు ముగ్గురు వారు బీదా మస్తాన్‌రావు, వేమిరెడ్డి ప్రభా కర్‌రెడ్డి, ఆదాల ప్రభాకర్‌రెడ్డి అని వీరు ఏంత ఎత్తు కోచ్చిన వోదుగి ఉంటారు అని కొనియాడారు. ఈ సందర్భంగా కోవూరు నియోజకవర్గం కృషికి సహక రించిన బీదా మస్తాన్‌రావు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమం వైకాపా యువనా యకుడు నల్లపరెడ్డి రజీత్‌రెడ్డి, కళైవా ణి, బుచ్చి నగరపంచాయితీ చైర్మన్ మోచర్ల సుప్రజ, జిల్లా చైర్మన్లు, నాయకులు, నియోజకవర్గం కన్వీనర్లు, మండల కన్వీనర్ గంధంవెంకటశేషయ్య, సచివాల యం కన్వీనర్ శ్రీనివాసులురెడ్డి, ఎంపీపీ గాలి జ్యో తి, తహసీల్ధారు రమాదేవి, ఎపిడీవో సుబ్రహ్మ ణ్యం, ఎస్సై సుబ్బరావు, ఎఇలు, వ్యవసాయ అది. కారి లక్ష్మీ, విద్యాధికారి వసంతకుమారి, ఎపిఎం రుక్మిణి, నాయకులు సనీల్‌రెడ్డి, రంగారెడ్డి తదితరులు పాల్గోన్నారు.

## పోలేరమ్మ జాతరలో బీద, రామిరెడ్డిలు



**కావలి రూరల్, జులై 30 ప్రభాతవార్త:** కావలి రూరల్ మండలం చెంచుగానిపాళెం గ్రామంలో అత్యంత వైభవంగా జరుగుతున్న పోలేరమ్మ జాతర చివరి రోజు ఆదివారం నిర్వహించిన పొంగళ్ల కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు, కావలి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బీద మస్తాన్‌రావు, కావలి శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డిలు పాల్గొన్నారు. పోలేరమ్మ తల్లిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ బాధ్యులు వీరిని దుశ్శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యులు జంపాని రాఘవులు, రాష్ట్ర గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ నాయుడు రాంప్రసాద్, కావలి మండల జెసిఎస్ కన్వీనర్ నాగన్నగారి శ్రీనివాసులు, మాజీ ఎంపిపి పర్రి మహేశ్వరి, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పొంగళ్ళ కార్యక్రమంలో పాల్గొన్న మాలేపాటి



**కావలి రూరల్, జులై 30 ప్రభాతవార్త:** కావలి రూరల్ మండలం చెంచుగాని పాళెం గ్రామంలోని పోలేరమ్మ ఉత్సవాలలో చివరి రోజు ఆదివారం ఆ గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు నాశిన జాలారావు, పోసిన శ్రీనివాసులు, తాత హరిబాబుల స్వగృహాలలో జరిగిన పొంగళ్ళ కార్యక్రమంలో కావలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు పాల్గొన్నారు. గ్రామంలోని ప్రజలందరిని పలకరించి అమ్మవారి ఆశీస్సులు మీకు వుండాలని కోరారు. ఈ కార్యక్రమంలో కావలి రూరల్ మండల టిడిపి అధ్యక్షులు ఆవుల రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి ఉప్పాల వెంకట్రావు, టిడిపి నాయకులు సోమయ్యగారి రమణ, ఉప్పాల శ్రీనివాసులు, టిడిపి నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సెలవులో చేజర్ల తహసిల్దార్

**చేజర్ల,జులై30ప్రభాతవార్త:** చేజర్ల తహసిల్దార్‌గా వ్యవహరిస్తున్న ఆత్మకూరు తహసిల్దార్ లక్ష్మీనర్శింహం సెలవులో వెళ్ళినట్లు సమాచారం. చేజర్ల మండలంలో ఇటీవల పొజిషన్ సర్టిఫికేట్ ఇచ్చేందుకోసం లంచం డిమాండ్‌చేసి ఎసిబికి ఒక విఆర్ఓ పట్టుబడిన విషయం పాఠకులకు విదితమే. ఆ సందర్భంలోనే తహసిల్దార్ శివకృష్ణయ్యను మనుబోలుకు బదిలీ చేశారు. ఆత్మకూరు ఆర్‌డిఓ కార్యాలయంలో పనిచేస్తున్న ఎలక్షన్ డిటి రామ్మోహన్‌రావ్‌ను చేజర్ల తహసిల్దార్‌గా నియమించారు. విధుల్లో చేరిన రోజే ఎసిబి అధికారులు దాడి చేసి ఉండడం వలన ఇక్కడి రికార్డుల్లో ఎన్ని లుకలుకలున్నాయో తెలియదని ఈ మండలంలో తాను తహసిల్దార్‌గా చేయలేనంటూ చేతులెత్తేశారు. మరో వ్యక్తిని చేజర్ల తహసిల్దార్‌గా నియమించినా ఆయన రావడానికి సుముఖత చూపకపోవడంతో ఆత్మకూరు తహసిల్దార్ లక్ష్మీనర్శింహంకు ఇన్‌చార్జ్ ఇచ్చారు. ఆయన కూడా సెలవులో వెళ్ళినట్లు సమాచారం. రీసర్వేలో రైతుల వద్ద భారీగా డబ్బులు గుంజుతున్నారని రికార్డులు తారుమారు చేస్తున్నారని ఆరోపణలు జోరుగా విన్పిస్తున్నాయి. రీసర్వే సిబ్బంది చేసే పొరపాట్లకు తహసిల్దార్‌గా సంతకం చేసిన వ్యక్తే కేసుల్లో ఇరుక్కుంటారన్న భయంతో ఇక్కడికి తహసిల్దార్‌లు రావడానికి భయపడుతున్నట్లు సమాచారం. ఇదివరకు ఇక్కడ డిప్యూటీ తహసిల్దార్‌గా పనిచేస్తున్న పుట్టాబత్తిన విజయ్‌కుమార్‌ను ఎసిబికి బదిలీ చేశారు. చేజర్ల మండల తహసిల్దార్‌గా పనిచేసేందుకు ఎవరూ ముందుకురాకపోవడం వలన విద్యార్థుల సర్టిఫికేట్లకు, పలురకాల రెవెన్యూ పనులకోసం ప్రజలు ఇబ్బంది పడాల్సి వస్తుంది. జిల్లా స్థాయి అధికారులు స్పందించి చేజర్లకు తహసిల్దార్‌ను నియమించాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## సజీవినీ ఆరోగ్య ఉచిత వైద్యశిబిరం



**కలిగిరి, జూలై30,ప్రభాతవార్త;** కాకర్లట్రష్ట్ఆద్వర్యంలో కలిగిరి మండలంలోని తెల్లపాడులోనిర్వహించిన సంజీవినీ ఆరోగ్య ఉచిత వైద్యశిబిరం నిర్వహించగా మొత్తం 150మంది ఉచితముగా వైద్యశేవలు పొందినట్లు కాకర్ల ట్రష్ట్‌నిర్వాహకులు తెలిపారు. కాకర్ల ట్రష్ట్ అదినేత కాకర్ల సురేష్ నియోజకవర్గ ప్రజల ఆరోగ్యంకోసం ఏర్పాటు చేసిన ఆరోగ్యసంజీవినీ ఉచిత వైద్యశిబిరం నియోజకవర్గంలోని గ్రామాలలో పర్యటిస్తూ ప్రజలకు ఉచితముగా కార్పొరేట్ వైద్యంఅందజేస్తున్నారు. ఈక్రమంలో ఆదివారం తెల్లపాడులో నిర్వహించిన ఉచిత సంజీవినీ ఆరోగ్య శిబిరంలో మొత్తం 150మందికి వివిదరకాల వైద్యపరీక్షలు నిర్వహించారు.అంతేగాక 112మందికి కంటికి సంభందించిన వైద్యపరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి తగిన మందులు అందజేశారు. ఈసందర్బంగా వైద్యచిట్కాలనూ ప్రజలకు తెలియజేసి చైతన్యులను చేశారు.ఈ కార్యక్రమంలోగద్దగుంట శేషయ్య యాదవ్,డబ్బుగుంటబుజ్జియ్య,ఒంటేరు మదు,చల్లా కొండలరావు,లింగడి వెంకట రత్నం, కుట్టుబోయిన మాదవ్,ప్రవీణ్,కేతినేని పవన్ కల్యాణ్,శివ,తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ వెంకారెడ్డిని పరామర్శించిన మాలేపాటి



**కావలి, జులై 30 ప్రభాతవార్త:** కావలి పట్టణ ప్రముఖ వైద్యులు డాక్టర్ వెంకారెడ్డిని ఆదివారం ఆయన నివాసంలో టిడిపి కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితులు అడిగి తెలుసుకున్నారు. త్వరితగతిన కోలుకోవాలని మాలేపాటి కోరారు. కుటుంబ సభ్యులతో ముచ్చటించారు. మాలేపాటితో పాటు టిడిపి ఎస్సీ సెల్ కావలి నియోజకవర్గ అధ్యక్షులు దావులూరి దేవకుమార్ పాల్గొన్నారు.

## పేదరికం నిర్మూలనే ప్రభుత్వ ధ్యేయం

అనంతసాగరం,జులై30ప్రభాతవార్త: పేదరిక నిర్మూలనే ప్రభుత్వ ధ్యేయమని ఆత్మకూరు నియోజకవర్గ



శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం అనంతసాగరం మండలం సోమశిల సచివాలయ పరిధిలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డికి జడ్పీటిసి సభ్యులు రాపూరు వెంకటసుబ్బారెడ్డి, స్థానిక ప్రనజా ప్రతినిధులు, నాయకులు గజమాలతో సన్మానించి స్వాగతించారు. అనంతరం ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి ముఖ్యమంత్రి అందజేసిన సంక్షేమ పథకాలను ప్రతి గడపకు వెళ్ళి వివరించి సంక్షేమ లబ్ధి కరపత్రాలను అందజేశారు. ఎమ్మెల్యే పర్యటనలో సిద్ధి గోపమ్మ అనే వితంతువు తనకు పెన్షన్ రాలేదని చెప్పడంతో వెంటనే ఆయన 10వేల రూపాయలను తన సొంత నిధులు అందజేశారు. పెన్షన్ మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. రాష్ట్రంలో జగనన్న సంక్షేమ పాలనతో 5శాతం పేదరికం తగ్గిందన్నారు. తమ సోదరుడు దివంగత మంత్రి మేకపాటి గౌతంరెడ్డి గతంలో ప్రారంభించిన అనేక పనులు ఇప్పటికే పూర్తిచేశామని ఈ ప్రాంతంలో హైలెవల్ కెనాల్, నారంపేట ఇండస్ట్రియల్ పార్క్ లో పరిశ్రమల ఏర్పాటుపై దృష్టి సారిసు_న్నామన్నారు. సోమశిలకు రహదారి విషయమై ఇప్పటికే దానిని జాతీయ రహదారిగా మార్చాలంటూ కేంద్ర రవాణా శాఖామంత్రికి విన్నవించామన్నారు. వారం రోజుల క్రితం నియోజకవర్గంలోని పలు రోడ్లకు మరమ్మతుల కోసం నిధులు మంజూరు చేశారని దీన్ని జాతీయరహదారిగా మార్చడం వలన నిధులు మంజూరు చేయలేదన్నారు. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్ళి పరిష్కార దిశగా కృషి చేస్తామన్నారు. మండలాధ్యక్షురాలు పెయ్యల సంపూర్ణమ్మ, మండల సచివాలయాల కోఆర్డినేటర్ అక్కలరెడ్డి అంకిరెడ్డి, స్థానిక నాయకులు , ఎంపిడిఒ ఎ.మధుసూధన్‌రావ్, తహసిల్దార్ ప్రదీప్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## త్రైత సిద్ధాంత భగవద్గీతపై ప్రచారం

**కలువాయి జులై 30 ప్రభాతవార్త:** మండలంలోని సీతారామ పల్లి,రామన్నగారిపల్లి,చింతలపాళెం, గ్రామాలలో ఆదివారం త్రైతసిదా ్ధంత భగవద్గీతపై ప్రచార కార్యక్రమాన్ని త్రైత సిద్ధాంతం ,హిందూ జ్ఞాన వేదిక, ప్రబోధ సేవసమితి పొదలకూరు కమీటి అద్యక్షులు పెంచలనరసయ్య ఆద్వర్యంలో ఈకార్యక్రమాన్ని నిర్వహించారు. తెలుగు బుక్‌ఆప్ రికార్డు ్స అవార్డు గ్రీహిత ఆచార్య ప్రభోదానంద యోగీశ్వరులు రచించిన ఆదా ్యతి ్మక త్రైత సిద్ధాంత గ్రంధాలను ప్రచారం చేశారు.ఈకార్యక్రమంలో సభ్యులు కొండయ్య ,కృష్ణయ్య,శేషాద్రి, తదితరులు పాల్గోన్నారు.




## మణిపూర్‌లో క్రైస్తవులపై జరుగుతున్న దాడుల్ని అరికట్టాలి

**కావలి, జులై 30 ప్రభాతవార్త:**మణిపూర్‌లో క్రైస్తవులపై, చర్చిలపై జరుగుతున్న దాడుల్ని వెంటనే అరికట్టాలని క్రిస్టియన్లు డిమాండ్ చేశారు. మణిపూర్ దాడి సంఘటనలను నిరసిస్తూ ఆదివారం సాయంత్రం కావలి జాతీయ రహదారిపై యునైటెడ్ క్రిస్టియన్ల ఆధ్వర్యంలో శాంతి నిరసన ర్యాలీని భారీ స్థాయిలో నిర్వహించారు. ఈ ర్యాలీ స్థానిక ఎబియం సెంటర్ నుండి ఒంగోలు బస్టాండ్ మీదుగా జాతీయ రహదారిపై ఓవర్ బ్రిడ్జి సెంటర్‌కు చేరింది. ఓవర్ బ్రిడ్జి సెంటర్‌లో క్రిస్టియన్లు మానవహారంగా నిలబడి ట్రాఫిక్‌ను స్తంభింపజేశారు. క్రైస్తవ సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ నేతలు మాట్లాడారు. మణిపూర్‌లో క్రైస్తవుల మీద, చర్చిల మీద జరుగుతున్న మారణకాండపై ఆగ్రహాలు వ్యక్తం చేశారు.ప్లెకార్డులు పట్టుకొని నిరసన నినాదాల ప్రదర్శన నిర్వహించారు. చర్చిల పాస్టర్లు, విద్యార్థులు, క్రిస్టియన్ మహిళలు, ఎమ్మార్పీఎస్ నేతలు భారీ స్థాయిలో తరలివచ్చి పాల్గొన్నారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడాలన్నారు. లౌకికతత్వం మన దేశ ఘనత అని తెలిపారు. మణిపూర్‌లో హింసను ఆపాలన్నారు. అమాయకులను చంపవద్దన్నారు. మహిళలను గౌరవించాలన్నారు. మణిపూర్ సంఘటనకు నిరసనగా క్రిస్టియన్లు చేసిన నినాదాలు కావలి జాతీయ రహదారిపై దద్దరిల్లాయి.



## 2024లో ఎంయల్‌ఏలు, మంత్రులు ఇళ్లకు పోవడం ఖాయం;జనసేన



**కలిగిరి, జూలై30, ప్రభాతవార్త;** వైసిపి అదికారం లోకివచ్చిన నాలుగున్నర ఏళ్లల్లో జగనన్న కాలనీలు ఇస్తున్నట్లు ముఖ్యమంత్రి ప్రకటనలు ఇస్తున్నారని కాలనీలు ఇచ్చే సంగతి దేవుడెరుగు. రాబో యే2024లో ఇప్పటి మంత్రులు,యంఎల్‌ఏలును ఇళ్లకు పంపడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని జనసేన నాయకులువిమర్శించారు.జనసేన రాష్ట్రనాయకుల పిలుపుమేరకు 'పెయిల్యూర్‌ఆప్‌జగన్న కాలనీలు' అనేనినాదంతో జనసేన జిల్లా ,నియోజకవర్గ నేతలు కార్యకర్తలుఆదివారం ఉదయగిరి నియోజకవర్గంలోని వింజమూరు ,కలిగిరి మండలాలలో పర్యటించి జగనన్న లేఔట్లను పరిశీలించారు. ఈసందర్బంగా వారు మాట్లాడుతూ జగనన్న ఇళ్లు పేదలకు కన్నీళ్లుగా మిగిలాయన్నారు. వైసిపి అదికారంలోకి వచ్చిన నాలుగేళ్లల్లో ఇళ్లు కట్టిస్తున్నామంటూ కల్లబొల్లి మాటలతోప్రజల్నిమబ్య పెడుతున్నా రన్నారు.దీనితో ప్రజలు నాయకుల మాటలు నమ్మి విసుగెత్తి పోయారన్నారు.ఇప్పుడు జగన్మోహన్‌రెడ్డి చెప్పే కల్లబొల్లి మాటలు ప్రజలు నమ్మరన్నారు.అందుకోసమే ఎన్నికల కోసం ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు.జగన్న కాలనీలు రాయల్ ప్యాలెస్ లాగా ఉన్నాయని నేతలు చెబుతున్నా అక్కడ రాయల్ బ్రాందీ కాళీసీసాలు దర్శనమిస్తు న్నాయన్నారు.నాయకులు వేసిన జగనన్న లేఔట్లలో అసాంఘిక కార్యకలాపాలకు నిలయాలుగా మారాయన్నారు.ఈ కార్యక్రమంలోజిల్లా ప్రదాన కార్యదర్శి గునుకుల కిషోర్,కోలా విజయలక్ష్మి,సుదీర్ దిలీఫ్‌కుమార్,వెంకట్,రాము, చైతన్య, ప్రశాంతన తదితరులు పాల్గొన్నారు.















## రొట్టెలపండగ దృశ్యమాలిక

ఫోటోలు: నందా మాల్యాద్రి







## పార్టీలో చేరిన వారికి సముచిత స్థానం



**నెల్లూరు జూలై 30, ప్రభాతవార్త-వైద్యం:** తెలుగుదేశం పార్టీలో చేరుతున్న వారికి సముచితస్థానం కల్పిస్తామని నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే, రూరల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో శ్రీధర్‌రెడ్డి సమక్షంలో దేవరపాలెం గ్రామానికి చెందిన యువత టీడీపీలో చేరారు. ఈ సందర్భంగా వారందరికీ పసుపుకండువాలను కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం కోటంరెడ్డి మాట్లాడుతూ టీడీపీ కోసం కష్టపడి 2024 సార్వత్రిక ఎన్నికల్లో నారా చంద్రబాబునాయుడు రాష్ట్ర ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన అవసరం యువతకు ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బొమ్మి నాగరాజు, యనమండల చిట్టిబాబు, కత్తి ప్రసాద్, తాటిపర్తి వాసు, తాటిపర్తి నారాయణ, టి వినోద్, అనిల్, సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## కేంద్రం నిధులతోనే రాష్ట్ర ప్రభుత్వం సోకులు



**కోవూరు జూలై 30 ప్రభాతవార్త :** కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ ఆంధ్రప్రదేశ్‌కు ఇచ్చిన నిధులతోనే ఈ ప్రభుత్వం తాము చేసినవిగా చెప్పుకుంటూ ముందుకు సాగుతుందని మండల బీజేపీ అధ్యక్షుడు రఘురామయ్య తెలిపారు. కోవూరు మండలం వేగూరు గ్రామంలో గడపగడపకు వెళ్లి ఈ తొమ్మిదేళ్ల పాలనలో బీజేపీ అందించిన నిధులు, అభివృద్ధిపై ఆదివారం కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ గ్రామంలో కాలనీల్లో కడుతున్న గృహాలు కూడా కేంద్రం నిధులు మంజూరు చేస్తుందన్నారు. రేషన్ బియ్యం, కరోనా సమయంలో వేసుకున్న వ్యాక్సిన్ కూడా కేంద్ర ప్రభుత్వమే పంపిణీ చేసిందేనన్నారు. ఉజ్వల యువజన పథకం ద్వారా రాష్ట్రంలో ఐదు లక్షల మంది ఉచితంగా కేంద్ర ప్రభుత్వం గ్యాస్ కనెక్షన్లు పంపిణీ చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా ఈ తొమ్మిదేళ్ల పాలనలో ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన ద్వారా ఆంధ్రప్రదేశ్‌లో 3273 కిలోమీటర్ల గ్రామీణ రోడ్లు కేంద్రం నిధులతో నిర్మాణం చేయడం జరిగిందన్నారు. ఇంకా ఎన్నో రాష్ట్రానికి కేంద్రం ద్వారా పథకాలు అందుతున్నాయన్నారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించాలన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నేతలు నగేష్, పెంచల్‌రెడ్డి, శ్రీకాంత్, మల్లికార్జున, తదితరులు ఉన్నారు.

## పలు సేవా కార్యక్రమాలు నిర్వహించిన సంయుక్త సేవా సంస్థ



**కావలి రూరల్, జూలై 30 ప్రభాతవార్త:** సంయుక్త సేవా సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. కావలి పట్టణంలోని ప్రముఖ వైద్యులు డాక్టర్ పి.శ్రీధర్, డాక్టర్ కె.జాన్సీ దంపతుల రెండో కుమారుడు పి.అశిత్ పుట్టిన రోజు సందర్భంగా కావలి వెంగళరావునగర్‌లోని సంయుక్త సేవా సంస్థ కార్యాలయంలో సంరక్షణలో వున్న పిల్లల మధ్య కేక్‌ను కట్ చేసి ఘనంగా పుట్టిన రోజు వేడుకలు జరుపుకున్నారు. అనంతరం పిల్లలకు స్వీట్స్ పంచి పెట్టి భోజనం అందజేశారు. అలాగే కావలి పట్టణంలోని డాక్టర్ రామస్వామి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌లో పనిచేస్తున్న ఉద్యోగి స్మిత వారి కుమారుడు అల్ఫ్రెడ్ పుట్టిన రోజును పురస్కరించుకొని ముసునూరులోని ఎపి ట్రైబల్ వెల్ఫేర్ బాలికల పాఠశాలలో బాలికలకు దుప్పట్లు పంపిణీ చేసి చాక్లెట్లను అందజేశారు. కావలి పట్టణ వైకుంఠపురం క్వాలిటీ చికెన్, మటన్ స్టాల్ నిర్వాహకుడు పి.వి.రమణ కుమారుడు పి.వి.సోహన్ నాగసూర్య పుట్టిన రోజు సందర్భంగా తుఫాన్‌నగర్‌లోని పేదలకు భోజన ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వివిధ స్వచ్ఛంద సంస్థల గౌరవాధ్యక్షులు ఎస్.కె.ఖాదర్‌బాషా, సంస్థ సభ్యులు యం.అజిత్‌బాబులు మాట్లాడుతూ దాతల సహకారంతో ముగ్గురు పిల్లల పుట్టిన రోజు సందర్భంగా పేదలకు పలు సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని తెలిపారు. దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. ఇటువంటి కార్యక్రమాలు నిర్విరామంగా కొనసాగిస్తున్న సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు గంగపట్నం సురేంద్రను అభినందించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పి.శ్రీధర్, ప్రిన్సిపాల్ సుజాత, దాత స్మిత, సంస్థ సభ్యులు యం.వి.యన్.ప్రసాదరావు, నేలటూరి శివ, ప్రసాదరెడ్డి, వ్యవస్థాపక అధ్యక్షులు గంగపట్నం సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## నేతన్నలకు అండగా ఉంటా - కాకర్ల



**వింజమూరు, జూలై30ప్రభాతవార్త:** ఉదయగిరి నియోజకవర్గంలోని చేనేత కార్మికులకు కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్య, వైద్యం, ఆరోగ్యం తదితర విషయాల్లో తనవంతు సహాయ సహకారాలు అందిస్తామని ట్రస్ట్ చైర్మెన్ కాకర్ల సురేష్ పేర్కొన్నారు. ఆదివారం వింజమూరు బిసి కాలనీలోని చౌడేశ్వరి అమ్మవారి ఆలయాన్ని కాలనీ వాసులు అభ్యర్థన మేరకు అమ్మవారికి దర్శించుకొని అనంతరం పలువురు నేతన్నల నివాసాలకు వెళ్ళి వృత్తిలో ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకున్నారు. తమ ట్రస్ట్ ద్వారా అందిస్తున్న సేవల్లో కాలనీవాసులు భాగస్వాములు కావడం సంతోషకరమన్నారు. తనవంతు సహాయ సహకారాలు తమ ట్రస్ట్ ద్వారా నిరంతరం కొనసాగిస్తామని ఇప్పటికే ఈ ప్రాంతంలో సంజీవిని ఆరోగ్య రథం ద్వారా ఉచిత వైద్యసేవలు అందిస్తున్నా మన్నారు . అనారోగ్య సమస్యలున్నవారు తమ ఆరోగ్య రథం ద్వారా ఉచితంగా వైద్యపరీక్షలు చేయించుకొని మందులను పొందవచ్చన్నారు. ఈకార్యక్రమంలో కాకర్ల ట్రస్ట్ సిఇఒ వెంకట్, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## పేకటా స్థావరాలపై పోలీసులు దాడులు




**ఉదయగిరి జూలై 30 ప్రభాతవార్త:** నియోజకవర్గ కేంద్రమైన ఉదయగిరిలోని గుల్లపాళెం,షబ్బీర్‌కాలనీ, సమీపంలో పేకటా స్థావరాలపై పోలీసులు దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ ఇంద్రసేనారెడ్డి మాట్లాడుతు సిఐ వి.గిరిబాబు ఆదేశాల మేరకు పలు చోట్ల నిర్వహించిన దాడులలో మొత్తం 10 మందిని అరెస్టు చేసినట్లు ఆయన తెలిపారు. వారి వద్ద నుండ 5 వేల 8 వందల రూపాయాలు నగదును స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో ఏఎస్ఐ,కానిస్టేబుల్స్ పాల్గొన్నారు

## రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి



**నెల్లూరు జూలై 30, ప్రభాతవార్త-వైద్యం:** ధరలక్ష్మీపురంలో హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ అధ్యక్షుడు కుంచాల విజయ్‌భాస్కర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరాన్ని టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి, మల్లిరెడ్డి కోటారెడ్డిలు ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా గిరిధర్‌రెడ్డి మాట్లాడుతూ 2010లో ప్రారంభించిన హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ నేటి వరకు అనేక సేవా కార్యక్రమాలు చేయడం అభినందనీయమన్నారు. ప్రతి ఒక్కరు రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలని యువతకు సూచించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర పార్టీ రైతు కార్యదర్శి సారంగం గున్నయ్య, కాకుపల్లి సర్పంచ్ ఈశ్వరయ్య, మావిళ్ళ మధురెడ్డి, కావలి రెడ్‌క్రాస్ సభ్యుడు రవిప్రకాష్, ప్రసన్న ,ఆంజనేయులు, మోపూరు భాస్కర్‌నాయుడు, నాగేశ్వరరావుగౌడ్, అప్సర్‌బాషా, పవన్, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అప్రమత్తతతో వుంటే ప్రాణాపాయం నుంచి తప్పించవచ్చు



**బిట్రగుంట, జూలై 30 ప్రభాతవార్త:** ఎవరైనా ఒక వ్యక్తి అచేతనంగా అకస్మాతుగా పడిపోయినప్పుడు అప్రమత్తంగా వుండి ప్రాథమిక సహాయం అందిస్తే ప్రాణాపాయం నుండి తప్పించవచ్చునని నెల్లూరు మెడికవర్ హాస్పిటల్ హెచ్‌వోడి ఎమర్జన్సీ విభాగానికి చెందిన డాక్టర్ కృష్ణచైతన్య పేర్కొన్నారు. బిట్రగుంట వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నెల్లూరు మెడికవర్ హాస్పిటల్‌చే పిఆర్‌పి కార్యక్రమంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కృష్ణ చైతన్య మాట్లాడుతూ అచేతనంగా వ్యక్తి పడిపోయినప్పుడు ప్రాథమిక సహాయం అందించి బ్రైన్ డెడ్ కాకుండా ఆసుపత్రికి చేరే వరకు ఏ విధంగా కాపాడుకుంటే తద్వారా రక్షించవచ్చునన్న విషయంపై వాకర్స్ అసోసియేషన్ సభ్యులకు అవగాహన కల్పించారు. ఇందుకు అవసరమైన శిక్షణను ప్రయోగాత్మకంగా చూపించి శిక్షణ పొందిన వారికి సర్టిఫికేట్లను కూడా అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైద్యులు డాక్టర్ ఆనందసాగర్ మాట్లాడుతూ ఎదుటి వారి ప్రాణాల్ని కాపాడటం మనచేతిలోనే వుంటుందని సభ్యులంతా అవగాహన కల్పించుకొని అందరికి ఉపయోగపడే విధంగా శిక్షణను సార్థకత చేసుకోవాలని సూచించారు. అనంతరం పాల్గొన్న వారందరికి ఆయన పౌష్టికాహారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఆయుర్వేద వైద్యాధికారి డాక్టర్ చంద్రశేఖర్, వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఆర్.శశికుమార్, గౌరవాధ్యక్షులు ఎ.కె.సుందర్‌రాజ్, ట్రెజరర్ చప్పిడి రవి, గుత్తి ప్రభాకర్, ఎందోటి రామయ్య, కుందుర్తి శ్రీనివాసులు, సత్యనారాయణాచార్యులు,బత్తుల రవిచంద్ర తదితరులు పాల్గొన్నారు.

## ఆకట్టుకున్న మణిపూర్ సంఘీభావ నిరసన ర్యాలీ




**కోవూరు జూలై 30 ప్రభాతవార్త :** భారతదేశంలోని మణిపూర్ రాష్ట్రంలో మహిళలపై జరుగుతున్న అరాచకాలను మత సంస్థలపై జరుగుతున్న దాడులను నిరసిస్తూ కోవూరు మండలంలోని యూకో ఆధ్వర్యంలో ఆదివారం సంఘీభావ నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు సంఘ కాపరులు మాట్లాడుతూ మణిపూర్ రాష్ట్రంలో ఇటువంటి దారుణాలు జరుగుతున్నా ప్రభుత్వాలు మౌనం వహించడం మంచిది కాదన్నారు. మత సంస్థలపై కూడా తమ ఇష్టానుసారంగా రౌడీ మూకలు దాడులు చేస్తున్నారని, ఈ విధంగా చేయడం మంచి పద్ధతి కాదన్నారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చొరవ తీసుకుని మణిపూర్ రాష్ట్రంలో శాంతియుత వాతావరణం నెలకొల్పేలా చేయాలన్నారు. దాడులు చేసిన వారిని కఠినంగా శిక్షించాలని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయం నుంచి బజార్ సెంటర్ వరకు ఈ శాంతియుత కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ ర్యాలీలో కోవూరు మండలంలోని అన్ని చర్చిల సంఘ కాపరులు, తదితరులు పాల్గొన్నారు.

## సాగునీటి ప్రాజెక్టుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్న సియం జగన్‌రెడ్డి



**కావలి, జూలై 30 ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వైసిపి పాలనలో సాగునీటి ప్రాజెక్టులను మూలపడేసిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి దక్కిందని తెలుగుదేశం పార్టీ కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు దుయ్యబట్టారు. కావలి టిడిపి కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. రైతు బాంధవుడు చంద్రన్న, రైతుల ద్రోహిగా జగనన్న అని రైతులు భావిస్తున్నారన్నారు. సాగునీటి ప్రాజెక్టులపై వైసిపి ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి అత్యంత దారుణమని ఆయన హెచ్చరికలు చేశారు. తెలుగుదేశం పార్టీ పాలనలో భారీగా సాగునీటి ప్రాజెక్టులకు నిధులు కేటాయించడం జరిగిందన్నారు. వైసిపి పాలనలో నామమాత్రంగా నిధులు కేటాయించి రైతుల అభ్యున్నతికి గండికట్టిందన్నారు. సోమశిల ప్రాజెక్టు కింద వున్న రైతులు రెండో కారు వేసి నీటి కోసం ఆందోళనలు చెందుతున్నారన్నారు. రాష్ట్రంలో 198 ప్రాజెక్టులు పూర్తి చేయాల్సి వుండగా సియం జగన్‌రెడ్డి పట్టించుకోకపోవడం దారుణమన్నారు. వాటిలో 102 ప్రాజెక్టులు రాయలసీమ ప్రాంతానికి చెందినవి అన్నారు. రాయలసీమ ప్రాంత ప్రజలకు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అన్యాయం చేస్తున్నారన్నారు. ఈ రాష్ట్రంలోని ప్రజలు, రైతులు వైసిపి పాలన పట్ల విసుగెత్తిపోయారన్నారు. రానున్న ఎన్నికలలో వైసిపి ప్రభుత్వానికి గుణపాఠం చెబుతారని మాలేపాటి హెచ్చరించారు. సాగునీటి ప్రాజెక్టులు పూర్తి స్థాయిలో పూర్తి కావాలంటే మళ్లీ చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా గద్దెనెక్కాలన్నారు. ఈ సమావేశంలో టిడిపి లీగల్ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పోట్లూరు శ్రీనివాసులు మాట్లాడారు. రాష్ట్రంలో రైతుల్ని వైసిపి ప్రభుత్వం గాలికొదిలేసిందన్నారు. నీటి పారుదల వ్యవస్థను నిర్వీర్యం చేసిన ఘనత వైసిపి ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. రైతులకు సబ్సిడీతో పరికరాలను అందించి, ఇరిగేషన్ వ్యవస్థను సక్రమంగా గాడిలో పెట్టిన చరిత్ర తెలుగుదేశం పార్టీదేనన్నారు. రైతుల గుండెల్లో టిడిపి చెరగని ముద్ర వేసుకుందన్నారు. వైసిపి పాలనలో జరుగుతున్న దుర్మార్గపు కార్యక్రమాలను ప్రజలు గమనిస్తున్నారన్నారు. ప్రాజెక్టుల విషయంలో నిధులు కేటాయించకుండా జాప్యం చేస్తూ రాష్ట్రాన్ని జగన్‌రెడ్డి అంధకారంలో నెట్టారని దుయ్యబట్టారు. ఈ సమావేశంలో టిడిపి కావలి రూరల్ మండల అధ్యక్షులు ఆవుల రామకృష్ణ, కావలి పట్టణ ఉపాధ్యక్షుడు గుత్తికొండ కిషోర్‌బాబు, జిల్లా పార్టీ అధికార ప్రతినిధి ఏగూరి చంద్రశేఖర్, ఎస్సీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఆత్మకూరి నాగరాజు, టిడిపి రైతు విభాగం జిల్లా ఉపాధ్యక్షుడు బొట్లగుంట శ్రీహరినాయుడు, వాణిజ్య విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి తటవర్తి వాసు, మైనార్టీ సెల్ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి షేక్ మస్తాన్, వాణిజ్య విభాగం కావలి నియోజకవర్గం అధ్యక్షుడు కోట రమేష్, నియోజకవర్గ బిసి సెల్ ప్రధాన కార్యదర్శి బూసి రవియాదవ్, 31వ వార్డు ఇన్‌చార్జ్ మంచాల ప్రసాద్, మన్నంగిదిన్నె టిడిపి నేత మోర్ల వెంకట్రావు, తదితరులు పాల్గొన్నారు.

## పోలేరమ్మ, మహాలక్ష్మి అమ్మవార్లను దర్శించుకున్న కాటంరెడ్డి సతీమణి శివప్రియ



**కావలి రూరల్, జూలై 30 ప్రభాతవార్త:** కావలి మండలం చెంచుగానిపాళెం గ్రామంలో జరుగుతున్న పోలేరమ్మ, మహాలక్ష్మమ్మ అమ్మవార్ల ఉత్సవాలకు దద్దాల ప్రభాకర్‌గౌడ్ ఆహ్వానం మేరకు ఆదివారం మాజీ శాసనసభ్యులు కాటంరెడ్డి విష్ణువర్ధన్‌రెడ్డి సతీమణి శివప్రియ కాటంరెడ్డి అమ్మవార్లను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దద్దాల రామకృష్ణ స్వగృహానికి ఆమె వెళ్లారు. ఆ కార్యక్రమంలో ఆమె వెంట అనంతరాజు కృష్ణంరాజు, గోసాల గోపాల్‌రెడ్డి, ఎరటపల్లి శేఖర్‌రెడ్డి, పాలవల్లి పద్మనాభరెడ్డి, అనుమాలశెట్టి శివ, పంగా వెంగళరెడ్డి, మద్దులూరి కొండయ్య, కె.గోపీకృష్ణ, కంచర్ల రఘు, మోహన్, కాటంగారి మల్లికార్జునరెడ్డి, అప్పల కళ్యాణ్‌చక్రవర్తి, కాటంరెడ్డి అభిమానులు పాల్గొన్నారు.

## నాశిరకంగా జగనన్న కాలనీల నిర్మాణం



**బుచ్చి జూలై 30ప్రభాతవార్త:** బుచ్చిరెడ్డిపాళెం మండలంలో జగనన్న కాలనీలు నాశిరకంగా జరుగుతున్నాయని జనసేన జిల్లా నాయకులు గునుకుల కిషోర్ ఆరోపించారు. బుచ్చిరెడ్డిపాళెం రామచంద్రాపురంలో నిర్మాణంలో ఉన్న జగనన్న కాలనీలు సందర్శించిన సందర్భంగా ఆయన మాట్లాడుతు బూడిదతో తయారు చేసిన రాళ్ళతో ఇండ్ల నిర్మాణాలు చేస్తున్నారని అవి ఎంతకాలం ఉంటాయని ప్రశ్నించారు. ఖాళీ ప్రదేశంలో ఉన్న గ్రావిల్ లోడి జగనన్న లేవుట్లకోసం అని చెప్పి రెండు సార్లు బిల్లులు చేసుకున్నారని విమర్శించారు. పేదల అభ్యున్నతి కోసం అని చెప్పి నాయకులు అభివృద్ధి చెందుతున్నారని ఆయన మండిపడ్డారు. జగనన్న కాలనీల విషయంలో కోట్ల రూపాయాలు అవినీతి జరిగిందని ఆయన ఆరోపించారు. గృహనిర్మాణ శాఖ అంతా తెలిసినా ప్రేక్షపాత్ర వహిస్తుందంటే దాని అర్థం ఏమిటని ఆయన ప్రశ్నించారు. ఈకార్యక్రమంలో జనసేన నాయకులు సుదీర్‌బద్దెపూడి, కార్యదర్శి ప్రశాంత్‌గౌడ్ ఖలీల్, హేమచంద్రయాదవ్, వర్షన్ ప్రసాద్, సురేష్ ,పసుపులేటి వెంకటరమణ, సాయి,షారు తదితరులు పాల్గొన్నారు.

## వేగూరు వాసి నరేంద్రకు డాక్టరేట్



**కోవూరు జూలై 30 ప్రభాతవార్త :** కోవూరు మండలం వేగూరు గ్రామానికి చెందిన కోన సురేంద్ర విక్రమ సింహపురి విశ్వవిద్యాలయంలో ' ఇంపాక్ట్ ఆఫ్ ఫైనాన్షియల్ ఇన్స్టిట్యూషన్స్ ఆన్ అగ్రికల్చరల్ సెక్టార్ ఏ కేస్ స్టడీ ఆఫ్ స్మాల్ అండ్ మార్జినల్ ఫార్మర్స్ ఇన్ ఎస్‌పీఎస్ఆర్ నెల్లూరు డిస్ట్రిక్ట్' అనే అంశంపై పరిశోధన చేసినందుకుగానూ డాక్టరేట్ పొందారు. ఈ అంశంపై ప్రొఫెసర్ వెంకట్రావు ఆధ్వర్యంలో పరిశోధన చేసి విక్రమ సింహపురి యూనివర్శిటీ నుంచి ఈ అవార్డును స్వీకరించారు. దీంతో వేగూరు గ్రామంలోని వారి కుటుంబ సభ్యులు, బంధువులు సంతోషం వ్యక్తం చేశారు.

## బుచ్చి-జొన్నవాడ రహదారికి 3.20 కోట్లు నిధులు మంజూరు



**కోవూరు జూలై 30 ప్రభాతవార్త :** కోవూరు నియోజకవర్గ పరిధిలోని బుచ్చి-జొన్నవాడ సిమెంట్ రోడ్డు నిర్మాణానికి ఆర్అండ్‌బీ శాఖ ద్వారా 3.20 కోట్లు నిధులు మంజూరు కావడం జరిగిందని ఆర్అండ్‌బీ డీఈ హనుమంతరావు తెలిపారు. ఆదివారం కోవూరులోని ఆర్అండ్‌బీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ఊటుకూరు, పట్టపుపాలె గ్రామానికి 60 లక్షలతో తారురోడునడ నిర్మాణానికి నిధులు మంజూరు కావడం జరిగిందని, ప్రస్తుతం ఈ రెండు పనులు టెండర్ దశలో ఉన్నాయన్నారు. దీంతో పాటు కోవూరు ప్రధాన రహదారి నూతన నిర్మాణం మరమ్మతులకు గానూ 9 కోట్ల మేర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపడం జరిగిందన్నారు. టెండర్ దశలు పూర్తి కాగానే నిర్మాణ పనులు వేగవంతం చేసేలా తగు చొరవ తీసుకుంటామన్నారు.

## గృహనిర్మాణాలు ఎపుడయ్యా చేపట్టేది



**వరికుంటపాడు, జులై30,ప్రభాతవార్త:** ప్రభుత్వం మాటలు కోటలుదాటుతు రాష్ట్రం లో వేల ఇళ్ళునిర్మించినట్టు గొప్పలు చెప్పుకో వడంతప్ప ఆచరణలోమాత్రం శూన్యమని వరికుంటపాడు మండల జనసేనపార్టీ అధ్యక్షులు రసూల్ పఠాన్ అన్నారు. ఆదివారం జనసేనాని పిలుపుమేరకు రాష్ట్ర వ్యాప్తంగ జగనన్న కాలనీలపర్యవేక్షణ కార్యక్రమంలో భాగంగ కనియంపాడు గ్రామంలోవున్న లేఅవ్‌ట్లను పరిశీలించారు. మండలంలో గృహనిర్మాణాలు చేపట్టలేదని లేఅవ్‌ట్లలో కనీస వసతులు కల్పించడంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. జగనన్న రెండవవిడతలో ఇచ్చిన ప్లాట్లలో కాగితాలకే పరిమితంకాగ స్థలాలు చూపకపోవడంవెనుక అధికారుల నిర్లక్షమా,లేక వై.కా.ప నేతల అలసత్వమా సామాన్యప్రజలతో ఆటలాడుకోవడం నిర్లక్షదోరణిని ఎండగడుతుందని అన్నారు. ఈకార్యక్రమంలోపార్టీ కార్యదర్శులు గోసు కొండయ్య, సంచిబోయిన మాదవ్, జనసైనికులు సాయికిరణ్, సునీల్, మధు, తదితరులు పాల్గొన్నారు.

## జనసేన బలోపేతానికి కృషి చేయాలి



**వింజమూరు, జులై30ప్రభాతవార్త:** ఉదయగిరి నియోజకవర్గంలో జనసేనపార్టీ బలోపేతానికి నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని జనసేన జిల్లా అధ్యక్షుడు మనూక్రాంత్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం స్థానిక విఆర్‌ఫంక్షన్ ప్లాజాలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని జనసేన నాయకులు అత్యుత్సాహంతో ఉన్నారని వారు సైనికుల్లా దూసుకుపోతున్నారని , పార్టీ సభ్యత్వాలను చేస్తుండడం అభినందనీయమన్నారు. పార్టీ బలోపేతానికి క్రియాశీలక సభ్యత్వాలే కీలకమని కావున సభ్యత్వాలను ఎక్కువగా చేయించాలన్నారు. నియోజకవర్గంలో క్రియాశీలక సభ్యత్వాలు ఇప్పటివరకు ఒక్కొక్కరు 1200పైచిలుకు చేసిన 5మందిని శాలువాలతో సత్కరించారు. ప్రస్తుతం రాష్ట్రంలో అరాచకపాలన సాగుతుందని ఈ పాలన నుండి విముక్తి చేసేందుకు జనసేనపార్టీ వ్యవస్థాపకులు పవన్‌కళ్యాణ్ ముఖ్యమంత్రి కావడమే మనందరి లక్ష్యమన్నారు. రాష్ట్రంలోని ప్రజలకు కష్టాలు, కన్నీళ్ళు తప్ప ఈ ప్రభుత్వంలో ఏమాత్రం సంక్షేమం, అభివృద్ధి కనిపించలేదన్నారు. పవన్‌కళ్యాణ్ ముఖ్యమంత్రి అయ్యేందుకు అందరూ ఆశీర్వదించాలని కోరారు. ఈకార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు బద్దెపూడి సుధీర్, ప్రధాన కార్యదర్శి గుణకుల కిషోర్, జనసేన వీర మహిళ కోలా విజయలక్ష్మి, స్థానిక ఎంపిటిసిసభ్యురాలు సాదం మౌనిక, జనసేన మండల అధ్యక్షుడు బండారు సత్యనారాయణ, జిల్లా కార్యదర్శి అల్లూరు రవీంద్ర, కమతం శ్రీనివాసులు, జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.

## మేకపాటి సోదరులను కలిసిన తిప్పిరెడ్డి



**వింజమూరు, జులై 30 ప్రభాతవార్త:** మాజీ ఎంపి మేకపాటి రాజమోహన్‌రెడ్డి , ఉదయగిరి సమన్వ యకర్త మేకపాటి రాజగోపాల్‌రెడ్డిలను వింజమూరు మాజీ జడ్పీటిసి సభ్యులు తిప్పిరెడ్డి నారపరెడ్డి మేకపాటి నివాసంలో ఆదివారం కలిశారు. ఈసంద ర్భంగా వింజమూరులో నెలకొన్న పలు సమస్యలను తిప్పిరెడ్డి వారి దృష్టికి తీసుకెళ్ళారు. గత ఎన్నికల సమయంలో పాతూరు చెరువును సమ్మర్‌స్టోరేజ్‌గా మార్చి ప్రజల దాహార్తిని తీర్చేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని దాన్ని నెరవేర్చాలని కోరారు. 2019-2020లో వింజమూరులో నెలకొన్న నీటిఎద్దడిని తీర్చేందుకు ఎమ్మెల్యే చెప్పిన మాట ప్రకారం కొందరు టాంకర్లతో నీటిని సరఫరా చేసి దాహార్తిని తీర్చారని అప్పటి బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని వాటి తాలూకా బిల్లులను ఇప్పించాలని కోరారు. పలు సమస్యలను వారి దృష్టికి తీసుకురాగా పరిష్కరించేందుకు కృషిచేస్తామన్నారు.

## సరస్వతిదేవికి వెండికిరీటం బహూకరణ



**ఆత్మకూరు, జులై30(ప్రభాతవార్త:** ఆత్మకూరు పట్టణంలోని శ్రీదేవి, భూదేవి సమేత అలగనందస్వామి దేవస్థానంలోని సరస్వతీ దేవి కి ఎన్ఆర్ఐ చల్లా రవీందర్‌రెడ్డి, ఆయన సతీమణి రోహిణిలు ఆదివారం వెండి కిరీటం బహూకరించారు. పట్టణంలో ని తూర్పువీధిలో ఉన్న అతి పురాతన మహిమాన్వితులైన శ్రీశ్రీ దేవి, భూదేవి సమేత అలగనందస్వామి దేవస్థానంలో గతంలో సరస్వతీదేవి విగ్రహాన్ని తమ సొంత ఖర్చులతో ఏర్పాటుచేసిన చల్లా రవీందర్‌రెడ్డి దంపతులు ఈ ఏడాది ఆ విగ్రహానికి వెండి కిరీటం బహూకరించారు. దాదాపు 70వేల రూపాయలు వెచ్చించి తిరుపతి పట్టణంలోనితయారు చేయించిన వెండి కిరీటాని న్ రవీందర్‌రెడ్డి సన్నిహితులు, విశ్రాంత ఉపాధ్యాయుడు కె.వి.శేషారెడ్డి , గిరిజ దంపతులు స్వామివారికి సమర్పించారు. సరస్వతీదేవికి కిరీట ధారణ చేయించిన అనంతరం ఆలయ పూజారి శ్రీనివాసశర్మ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా శేషారెడ్డి మాట్లాడుతూ తామెంతో ఇష్టదైవంగా భావించే సరస్వతి విగ్రహాన్ని ఈ ఆలయంలో ప్రతిష్టించి విగ్రహానికి వెండికిరీటం చేయించి అమ్మవారికి ధరించడం ఎంతో సంతోషకరంగా ఉందన్నారు. అనంతరం కార్యక్రమానికి సరస్వతీ పూజకు హాజరైన చిన్నారులకు నోట్‌పుస్తకాలు, పెన్నులు బహూకరించారు. చిన్నారుల తల్లిదండ్రులు , ఆలయ కమిటీ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## రాత్రి సమయంలో భక్తుల ఏర్పాట్లపై కమీషనర్ పర్యవేక్షణ



**నెల్లూరు కార్పొరేషన్, జులై30, ప్రభాతవార్త** బారా షాహీద్ దర్గా రొట్టెల పండుగకు విచ్చేసిన భక్తులకు రాత్రి సమయంలో అందుతున్న సౌకర్యాలను నగర పాలక సంస్థ కమీషనర్ వికాస్ మర్మత్ స్వయంగా పర్యవేక్షించారు. దర్గా ప్రాంగణంలోని భక్తులకు మంచినీటి వసతి, మరుగుదొడ్ల శుభ్రత, స్నానాల కేంద్రం వద్ద నీటి వసతి, స్వర్ణాల చెరువు తీరం వెంబడి లైట్లఏర్పాటు వంటి వివిధ అంశాలను కమీషనర్ శనివారం రాత్రి తిరిగి చూశారు. అలాగే దర్గా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన వివిధ హోటళ్లు, తినుబండారాల దుకాణాలను కూడా కమీషనర్ తనిఖీ చేసి ఆహార పదార్థాల నాణ్యతను పరిశీలించారు. నాణ్యత లేని ఆహారాన్ని విక్రయించరాదని దుకాణదారులను కమీషనర్ హెచ్చరించారు. బారా షాహీద్ దర్గా రొట్టెల పండుగకు విచ్చేసిన భక్తులకు అన్ని వసతులను కల్పించి పండుగను ప్రశాంతంగా ముగించేలా అన్ని చర్యలు తీసుకుంటున్నామని కమీషనర్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ వెంట డిప్యూటీ కమీషనర్ చెన్నుడు, ఇంజనీరింగ్ విభాగం ఎస్ఈ సంపత్‌కుమార్, ఈఈ సంజయ్, డీసీపీ దేవికుమారి, హెల్త్ విభాగం అధికారి వెంకట రమణ, మేనేజర్ ఇనాయతుల్లా అన్ని విభాగాల అధికారులు, సిబ్బంది ఉన్నారు.

## ఏపీ పెట్రోలియం ట్రేడర్లు అసోసియేషన్ ఈసీ సమావేశం




**నెల్లూరు టౌన్, జులై30, ప్రభాతవార్త** నెల్లూరు మినీ బైపాస్ రోడ్డులోని, కోటి ఇంద్రావతి మీటింగ్ హాల్ నందు నెల్లూరు జిల్లా పెట్రోలియం డీలర్ల అసోసియేషన్ సౌజన్యంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పెట్రోలియం డీలర్ అసోసియేషన్ అధ్యక్షులు, రామ్ గోపాల్‌కృష్ణ అధ్యక్షతన జరిగింది. డీలర్లను ఉద్దేశించి పని అంశాలను చర్చించి వారి సమస్యల గురించి, డీలర్ కమీషన్ కొత్త డీలర్షిప్, వినియోగదారులను ఉద్దేశించి పెట్రోల్ 20శాతం కలిపి పర్యావరణ రక్షణ కొరకు సెంట్రల్ ప్రభుత్వం ఇతరుల మేరకు ఆయిల్ కంపెనీలు బ్లెండ్ చేసి సరఫరా చేస్తున్నారు. ఇది వినియోగదారులు గమనించి వర్షాకాలంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచనలు ఇచ్చారు. అలాగే యూబ్యూబ్ వీడియోలు చూసి అపోహలు పోవద్దని, వెహికల్ ట్యాంక్ కెపాసిటి గురించి, మ్యాన్యువల్‌కు వాస్తవానికి పొంతన లేదని, ఈ విషయం లీగల్ మెట్రాలజి ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తామని, వెహికల్ మ్యానుఫ్యాక్చరర్స్ మాన్యువల్, మాన్యువల్ బాక్స్‌లో సుమారు అనే పదాన్ని జోడించడం జరిగిందని, కాబట్టి ఎలాంటి అనుమానాలు ఉన్న పెట్రోల్ బంకు యాజమాన్యంతో సంప్రదించి వారి అనుమానం నివృత్తి చేసుకోవాలని కోరారు. ఏపీఎఫ్‌పీటీ రాష్ట్ర ప్రెసి డెంట్ ఆర్.గోపాలకృష్ణ, సెక్రటరీ ఆర్.రవికుమార్, యాన్‌డీపీడీఏ రాష్ట్ర జిల్లా ప్రెసిడెంట్లు, నెల్లూరు అసో సియేషన్ మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

## రెండో రోజు కొనసాగిన రెడ్‌క్రాస్ సేవలు



**నెల్లూరు టౌన్, జులై30, ప్రభాతవార్త** ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ఎస్‌పీఎస్ఆర్ నెల్లూరు జిల్లా శాఖ చైర్మన్ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి ఆదేశాల మేరకు బారా సాహిద్ దర్గా జరుగుతున్న రొట్టెల పండుగ సందర్భంగా రెండో రోజు రెడ్‌క్రాస్ సంస్థ ఆధ్వర్యంలో ప్రథమ చికిత్సా శిబిరం, అంబులెన్స్ సర్వీసెస్, విపత్తుల నివారణ కార్యక్రమాలు ఆదివారం కొనసా గాయి. ఈ కార్యక్రమంలో 100మంది రెడ్‌క్రాస్ స్వచ్ఛంద సేవకులు కృష్ణచైతన్య డిగ్రీ కాలేజీ, డీకేడబ్ల్యూ కాలేజీల వారు సహకారం అందించారు. వివిధ ఘాట్‌ల్లో రొట్టెల పండుగ జరుపుకోవడానికి వచ్చినటువంటి వృద్ధులకు, వికలాంగులకు ఎటువంటిఇబ్బందులు కలగకుండా రెడ్‌క్రాస్ సహకారాలను అందించింది. స్వల్పంగా గాయపడిన 252 మంది భక్తులకు ప్రథమ చికిత్సలను అందించి తీవ్రంగా గాయపడిన ఇద్దరు భక్తులను అత్యవసర చికిత్సల కొరకు జీజీహెచ్ హాస్పిటల్‌కు రెడ్‌క్రాస్ అంబులెన్స్‌లో తరలించారు. ఘాట్‌లో తప్పిపోయిన ఆరుమంది చిన్నారులను రెడ్‌క్రాస్ సేవకులు కమాండ్ కంట్రోల్ రూమ్ అధికారులకు అప్పగించారు. ఈ రొట్టెల పండుగ సందర్భంగా నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్ వారి సహకారంతో వారి క్యాంపస్ నందు రక్తదాన శిబిరాన్ని రెండో రోజు విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ టి.శ్రీరంజని, యూత్‌రెడ్‌క్రాస్ కన్వీనర్ డాక్టర్ ఏవీ రమణయ్య, ఏఆర్‌వీ క్లినిక్ వైద్యులు ఎస్.వేగుగోపాల్, పీఎంపీ ప్రెసిడెంట్ కే.రవీంద్రబాబు, ఆర్ఎంపీ ప్రెసిడెంట్, గ్రామీణ వైద్యులు, రెడ్‌క్రాస్ సిబ్బంది పాల్గొన్నారు.

## బట్లదిన్నె రోడ్డు నిర్మాణాన్ని పర్యవేక్షించిన రామిరెడ్డి, బీద



**కావలి, జులై 30 ప్రభాతవార్త** కావలి రూరల్ మండలం బట్లదిన్నె గ్రామం రోడ్డు నిర్మాణాన్ని ఆదివారం కావలి శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి, రాజ్యసభ సభ్యులు, కావలి మాజీ ఎమ్మెల్యే బీద మస్తాన్‌రావులు పర్యవేక్షించి పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. అక్కడికి వచ్చిన నాయకులకు, ప్రజలను ఆత్మీయంగా పలకరించారు.

## ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల ఫెడరేషన్ శాఖ జిల్లా కార్యవర్గ సమావేశం



**నెల్లూరు అర్బన్, జులై30, ప్రభాతవార్త** శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కలెక్టరేట్ పరిసరాల్లో ప్రైవేటు భవనం నందు ఉదయం 11గంటలకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల ఫెడరేషన్ శాఖ జిల్లా కార్యవర్గ సమావేశం చేజర్ల సుధాకరరావు జిల్లా చైర్మన్, దేవిరెడ్డి రమణారెడ్డి, జిల్లా జనరల్ సెక్రటరీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సుమారు 23వేల మంది వీఆర్ఏలు కీలకమైన రెవెన్యూ వ్యవస్థలో 10500 వేతనంతో సేవలందిస్తూ చాలీచాలని జీతంతో కుటుంబ పోషణ భారమై ఇబ్బందులకు గురవుతున్నామని, ప్రతి ఒక్క వీఆర్ఏకి వారి విద్యా అర్హతలకు అనుగుణంగా పే స్కేల్ అమలు చేసి ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, 60 సంవత్సరాలు పైబడిన వీఆర్ఏ వారసులుకు ఉద్యోగాల కల్పన చేయాలని, ఏపీజీఈఎఫ్ జిల్లా చైర్మన్ చేజర్ల సుధాకరరావు విజ్ఞప్తి చేశారు. గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల రాష్ట్ర ఉపాధ్యక్షులు పిల్లి హరీష్‌రెడ్డి మాట్లాడుతూ రెవెన్యూ వ్యవస్థలో ప్రధాన భూమిక పోషిస్తూ అన్ని శాఖల అధికారులకు ప్రభుత్వ వ్యవహారాల్లో సేవలందిస్తున్న వీరి న్యాయమైన డిమాండ్ల పరిష్కారంలో గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల సంఘం తరుపున కాకర్ల వెంకటరామిరెడ్డి రాష్ట్ర చైర్మన్‌ద్వారా ప్రభుత్వానికి విన్నవిస్తామన్నారు. గ్రామ రెవెన్యూ సహాయకుల ఐక్య సంఘం రాష్ట్ర అధ్యక్షులు మద్రి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ యువ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి న్యాయమైన డిమాండ్లు తీర్చాలని, ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వెంటనే పరిష్కరిస్తున్న కాకర్ల వెంకటరామిరెడ్డి, ఏపీజీఈఎఫ్ రాష్ట్ర చైర్మన్, ఆరవ పాల్ రాష్ట్ర జనరల్ సెక్రటరీలు ఈ ప్రధాన సమస్యను పరిష్కరించి ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించేటట్లు చూడాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల సిటీ అధ్యక్షులు మట్టే బాలరాజు, వర్కింగ్ ప్రెసిడెంట్ కర్లగుంట మల్లిఖార్జున, వీఆర్ఏ అసోసియేషన్ నాయకులు దర్శకుంట, వెంకటేశ్వర్లు, చాన్ భాషా, నెల్లూరు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## డిఎస్ఆర్ ట్రస్ట్‌లో ఉచిత వైద్యశిబిరం

**అల్లూరు, జులై 30 ప్రభాతవార్త:** అల్లూరు నగర పంచాయతీ పరిధిలోని దేవిరెడ్డి శారద ఛారిటబుల్ ట్రస్ట్‌లో ఆదివారం ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ట్రస్ట్ సభ్యులు దేవిరెడ్డి దశరథరామిరెడ్డి ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ వైద్యశిబిరంలో కీళ్లు, ఎముకలు, నరాల స్పెషలిస్ట్ డాక్టర్ డి.మహేంద్రనాథ్‌రెడ్డి, జనరల్ ఫిజీషియన్ డాక్టర్ పి.హరికృష్ణ, డాక్టర్ హారికా బీమా, డాక్టర్ తరుణ్‌లు పాల్గొన్నారు. చుట్టు పక్కల గ్రామాల ప్రజలు 170 మంది వైద్యశిబిరంలో పాల్గొని వైద్య పరీక్షలు చేయించుకున్నారు. వారికి ఉచితంగా మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో డిఎస్ఆర్ ట్రస్ట్ వైద్యులు జెట్టి రమేష్, ట్రస్ట్ అడ్మిన్ మేనేజర్ అనిల్‌కుమార్‌రెడ్డి, స్కిల్ డెవలప్‌మెంట్ ఇన్‌చార్జ్ రామచంద్రరావు, ప్రిన్సిపాల్ లత చౌదరి, హోమియో వైద్యులు డాక్టర్ మహేంద్ర, ట్రస్ట్ సిబ్బంది పాల్గొన్నారు.

## జనసేన పార్టీ కిట్ల పంపిణీ



**అల్లూరు, జులై 30 ప్రభాతవార్త:** జనసేన పార్టీ ఆధ్వర్యంలో కిట్ల పంపిణీ కార్యక్రమాన్ని ఆదివారం కన్యకా పరమేశ్వరి కళ్యాణమండపంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు మనుక్రాంత్‌రెడ్డి, కేతంరెడ్డి వినోద్‌రెడ్డి, అళహరి సుధాకర్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జనసేన కార్యకర్తలనుద్దేశించి నాయకులు మాట్లాడుతూ రాజకీయ నాయకుల నుండి ఎటువంటి వత్తిడులు వచ్చినా, సమస్యలు ఏర్పడినా మా దృష్టికి తీసుకురావాలని కోరారు. మీరు ఫోన్ చేసిన వెంటనే కార్యకర్తలకు ఎటువంటి కష్టం వచ్చినా మేముంటున్నామని భరోసా ఇచ్చారు. జనసేన పార్టీ సభ్యత్వాన్ని తీసుకొని నాయకత్వాన్ని బలపర్చుకొని రాబోయే రోజుల్లో అధికార పార్టీకి గట్టిపోటీ ఇవ్వాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ అల్లూరు మండల అధ్యక్షులు కార్తీక్‌శర్మ, కత్తుల విజయ, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## డాక్టర్ వెంకారెడ్డిని పరామర్శించిన ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి



**కావలి, జులై 30 ప్రభాతవార్త:** కావలి పట్టణ క్రిస్టియన్‌పేటలో నివసిస్తున్న సీనియర్ ప్రముఖ వైద్యులు డాక్టర్ వెంకారెడ్డిని కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి పరామర్శించారు. ఆదివారం వైసిపి నేతలతో ఆయన డాక్టర్ వెంకారెడ్డి నివాసానికి వెళ్లారు. అనారోగ్యానికి గురై విశ్రాంతి తీసుకుంటున్న డాక్టర్ వెండారెడ్డి ఆరోగ్య పరిస్థితిని ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కావలి ప్రాంతంలో పేదల డాక్టర్‌గా వెంకారెడ్డికి మంచిపేరుందన్నారు. ఎంతో మంది పేదలకు రూపాయి ఫీజుతో వైద్యం అందించిన డాక్టర్ వెంకారెడ్డి అనారోగ్యంతో బాధపడటం బాధాకరమన్నారు. ఆయన త్వరగా కోలుకోవాలని పేదలకు వైద్యం అందించాలని ఎమ్మెల్యే కోరారు. ఆయన వెంట వైసిపి నేత కేతిరెడ్డి శివకుమార్‌రెడ్డి పాల్గొన్నారు.

## మహాశక్తిపై మహిళలకు అవగాహన



**కలువాయి జులై 30 ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారాచంద్రబాబునాయుడు ప్రకటించిన మినిమ్యానిఫెస్టోలో భవిష్యత్తుకు గ్యారెంటీలో మహిళలకోసం పొందు పరిచిన మహాశక్తి అనే కార్యక్రమాన్ని మండలంలోని దాచూరు గ్రామంలో ఆదివారం ప్రారంభించారు. వెంకటగిరి మాజీ ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణా ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు పార్టీ మండలాధ్యక్షులు గోనుగుంట వెంకటేశ్వర్లునాయుడు తెలిపారు. గ్రామ సర్పంచ్ రాజుల అనురాధ, ఆధ్వర్యంలో మ్యానిపెస్టు రెండోవరోజు గ్రామంలోని మహిళలకు ఇంటింటికి తిరిగి కార్యక్రమం గురించి వివరించి తెలియజేశారు. ఈకార్యక్రమంలో తిరుపతి పార్లమెంట్ మహిళా అధ్యక్షురాలు చక్రాల ఉషా ముఖ్య అతిథిగా పాల్గోనగా నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు కౌసల్యమ్మ, మహిళలు పాల్గొన్నారు.

## జొన్నవాడ కామాక్షితాయి దక్షణద్వారం ప్రారంభం



**బుచ్చి జులై30 ప్రభాతవార్త** పవిత్రపుణ్యక్షేత్రమైన జొన్నవాడలోని శ్రీమల్లికార్జునస్వామి, కామాక్షితాయి దేవస్థానం గోపురం దక్షణంవైపు గల ద్వారంను దాతలు బెంగుళూరుకి చెందిన సిటి అడిషనల్ డైరక్టర్ ఆఫ్ పోలీస్ ముప్వచంద్రశేఖర్ ఐపిఎస్, వారి ధర్నపత్ని ప్రీతిసెలిహ దంపతులు ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ పుట్టా సుబ్రమణ్యంనాయుడు దంపతులు ,ఆలయ ఇఒ డబ్బుగుంట వెంకటేశ్వర్లు, వారికి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం శ్రీలక్ష్మీగణపతి స్వామి వారికి, శ్రీమల్లికార్జునస్వామి వారికి, శ్రీసుబ్రమణ్యేశ్వరస్వామి వారికి, కామాక్షితాయికి, ప్రత్యేక పూజలు చేయించారు. అనంతరం వారిని శేష వస్త్రముతో సత్కరించి తీర్ధ ప్రసాదాలు అందించారు. ఈకార్యక్రమంలో గాలి కామాక్షయ్య దంపతులు పాల్గొన్నారు.

## మెడికవర్‌లో అత్యంత క్లిష్టమైన శస్త్రచికిత్స విజయవంతం




**నెల్లూరు జులై 30, ప్రభాతవార్త-వైద్యం** మెడికవర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో శ్రీకాంత్ అనే రోగికి మెడ ఎముక, వెన్నుపూసలకు సంబంధించిన అత్యంత క్లిష్టమైన శస్త్రచికిత్సను విజయవంతంగా పూర్తి చేసినట్లు ఆ ఆసుపత్రి న్యూరోసర్జన్ డాక్టర్ గంగపట్నం దినేష్ పేర్కొన్నారు, ఈ మేరకు మెడికవర్ ఆసుపత్రిలో ఆదివారం విలేఖరుల సమావేశం నిర్వహించారు. వెంకటాచలం మండలానికి చెందిన 24ఏళ్ళ వయస్సు గల శ్రీకాంత్ ప్రమాదవశాత్తు బావిలో జారిపడ్డాడన్నారు. తల, మెడ, ఎముక, వెన్నుపూసలకు తీవ్ర గాయాలైయ్యా యన్నారు. అతని కాళ్ళు, చేతులు చచ్చుపడిపోయిన స్థితిలో మెడికవర్ ఆసుపత్రికి తీసుకురావడం జరిగిందన్నారు. బాధితుడిని వెంటనే అత్యవసర విభాగంలో చికిత్స అందిస్తూనే తగు పరీక్షలు చేశామన్నారు. ఆ పరీక్షల్లో మెడ ఎముక, వెన్నుపూస చాలా తీవ్రస్థాయిలో విరిగినట్లు నిర్ధారించడం జరిగిందన్నారు. విషయాన్ని అత్యవసర విభాగం నుంచి సమాచారం అందుకున్న తాను ఆ రోగి తాలూకు బంధువులకు ధౌర్యం చెప్పి ఈ క్లిష్టతరమైన ఆపరేషన్‌ని విజయవంతంగా పూర్తి చేశామని దినేష్ తెలిపారు. మెడ ఎముక, వెన్నుపూసలు విరిగిన వారు తిరిగి కోలుకునే పరిస్థితి ఉండదనే ఆలోచన అవసరం లేదని ఎంతటి క్లిష్టమైన పరిస్థితిలో రోగి ఉన్నా మంచి వైద్యాన్ని అందించి రోగి గతంలోలా పనులు చేసుకునేలా సర్జరీలను ఇక్కడ చేస్తామన్నారు. అచేతనావస్థలోకి జారుకున్న రోగి ప్రస్తుతం పూర్తిస్థాయిలో తిరిగి కోలుకున్నాడన్నారు. శస్త్రచికిత్స తరువాత శ్రీకాంత్ తన పనులు తనకై తానే చేసుకునేలా యధాస్థాయికి వచ్చారన్నారు. ఇలాంటి ఎన్నో కష్టతరమైన మెదడు, వెన్నుపూసకు సంబంధించిన ఆపరేషన్లు మెడికవర్ ఆసుపత్రిలో చేస్తున్నామన్నారు.

## రాబోయేది టీడీపీ ప్రభుత్వం - పోలంరెడ్డి దినేష్‌రెడ్డి




**విడవలూరు, జులై30, ప్రభాతవార్త** రాబోయేది చంద్రన్న ప్రభుత్వమేనని కోవూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జి పోలంరెడ్డి దినేష్‌రెడ్డి అన్నారు. మండలంలో ముదివర్తి గ్రామంలో ఆదివారం మహాశక్తి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా దినేష్‌రెడ్డి మాట్లాడుతూ సంక్షేమాల పేరుతో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రాన్ని అప్పులపాలు చేశారని ఆయన విమర్శించారు. టీడీపీ మేనిఫెస్టోలో ఏర్పాటు చేసిన ప్రతి ఒక్క పథకం మహిళలకు, నిరుద్యోగులకు, ప్రజలకు ఖచ్చితంగా నూటికి నూరుశాతం ఉపయోగపడుతుందని అన్నారు. తల్లికి వందనం పథకంతో ఇంట్లో ఎంత మంది పిల్లలు చదువుకుంటే అంత మందికి ఈ పథకం ద్వారా ఏడాదికి రూ.15వేలు, ఆడ బిడ్డ నిధి పథకం కింద 18సంవత్సరాలు నిండిన ప్రతి స్త్రీకి నెలకురూ.1500, అన్నదాత పథకం కింద ప్రతి రైతుకు ఏడాదికి రూ.20వేలు టీడీపీ ప్రభుత్వంకల్పిస్తుందని అన్నారు. అనంతరం కోవూరు నియోజకవర్గ మహాశక్తి మహిళా అధ్యక్షురాలు జుగుంట స్నేహలత మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో ప్రజలు అధిక ధరలతో అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆమె ఆరోపించారు. అదే విధంగా టీడీపీ హయాంలో 500రూపాయల గ్యాస్ సిలిండర్ ధర నేడు జగన్ ప్రభుత్వంలో రూ.1200 నుంచి రూ.1300 లకు చేరుకుందని తెలిపారు. ఈమహాశక్తి కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ జిల్లా మైనార్టీ ప్రధాన కార్యదర్శి ఇమామ్ భాష, చెముకుల కృష్ణ చైతన్య, శ్రీనివాసులు, హజరత్, షరీఫ్, జగదీష్‌రెడ్డి, రాజు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సాయినగర్‌లో రూ.10.05లక్షలతో సీసీ రోడ్డు



కందుకూరు జులై 30, ప్రభాతవార్త కందుకూరు పట ్టణంలోని సాయినగర్ 8వలైన్ సమీపంలో ఎట్టకేలకు సీసీ రోడ్డు మంజూరు చేశారు. సుమారు 125మీటర్లు దూరంలో సీసీ రోడ్డునిర్మాణానికి రూ.10.05లక్షలు కేటాయించారు. ఈ మేరకు పనులు గుత్తేదారు జాజుల కోటేశ్వరరావు ఆధ్వర్యంలో పనులు ప్రారంభించారు. ఈ పనులను శనివారం మునిపల్ డీఈ బి.శ్రీ రామమూర్తి పరిశీలించారు. గత ఐదేళ్లగా నెలకొన్న సమస్యపరిష్కారానికి కృషిచేసిన శాసనసభ్యులు ఎం.మహీధర్‌రెడ్డికి, మునిసిపల్ కమీషనర్ మనోహర్‌కి ఈ ప్రాంత ప్రజలు కృతజ్ఞతలు చెప్తున్నారు. వివరాల్లోకి వెళితే..గత నాలుగేళ్ల కిందటే అప్పటి మునిసిపల్ కమీ షనర్ కె.అనూషా, ప్రస్తుత కమీషనర్ మనోహర్‌తో పాటు 30వ వార్డు సచివాలయ అధికారులుకు ఈ ప్రాంతంలో సీసీ రోడ్డు లేనందున ఎదురవుతున్న ఇబ్బందులను వివరించారు. అప్పటిలో పరిసర ప్రాంతాలలో సీసీ రోడ్లువేశారు. ఈ రోడ్డును వదిలేశారు. తదుపరి సమస్య తీవ్రతను స్థానిక శాసనసభ్యులు మహీధర్‌రెడ్డికి వివరించారు. దీంతో నిధుల లభ్యత మేరకు త్వరలో సీసీ రోడ్డు వేయిస్తామని మునిసిపల్ కమీషనర్ మనోహర్ ఎండార్సుమెంటు ఇచ్చారు. ఈ నేపద్యంలో తాజాగా సీసీ రోడ్డు పనులు ప్రారంభించడం, డీఈ శ్రీరామమూర్తి పనులు పరిశీలించడంతో ప్రజలు హర్షం వ్యక్తంచేస్తున్నారు. ఈ సందర్భంగా డీఈ మాట్లాడుతూ రోడ్డు విస్తీర్ణం దృష్ట్యా నిబంధనల మేరకు అవసరమైన ప్రాంతంలో 12అడుగుల వెడల్పుతో సీసీ రోడ్డు వేయాలని, పనుల నిర్వహణలో నాణ్యతా ప్రమాణాలను పాటించాలని నిర్వహకులుకు సూచించారు. ఈ కార ్యక్రమంలో ఇంజనీరింగ్ అసిస్టెంట్ శ్యామ్‌కుమార్‌తోపాటు పలువురు ఉన్నారు.

## వైకాపా నాయకులే జగనన్న కాలనీల కాంట్రాక్టర్లు



**నెల్లూరు, జులై30 ప్రభాతవార్త-విద్య** నగరంలో జరుగుతున్న జగనన్న కాలనీల నిర్మాణానికి వైకాపా నాయకులే కాంట్రాక్టర్లుగా వ్యవహరిస్తూ ఇష్టానుసారంగా అవినీతికి పాల్పడుతన్నారని జనసేన నగర అధ్యక్షులు దుగ్గిశెట్టి సుజయ్‌బాబు ఆరోపించారు. ఆదివారం నెల్లూరు రూరల్ పరిధిలోనిఅక్కచెరువుపాడులోని జగనన్న కాలనీల్లో నిర్మాణంలో ఉన్న ఇళ్లను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా సుజయ్‌బాబు మాట్లాడుతు ఇళ్ల నిర్మాణం పూర్తిగా నాశిరకంగా జరుగుతుందన్నారు. చిన్నపాటి వర్షానికే ఇటుకలు పొడి పొడిగా రాలిపోతూన్నయన్నారు. ఇక గోడలను పట్టుకుంటేనే పడిపోతున్నాయని, ఇటువంటి నాశిరకం నిర్మాణాల్లో పేదల ప్రజలు నివాసం ఉంటే వారి పరిస్ది తి ఏలా ఉంటుందోనని ఆందోళణ వ్యక్తంచేశారు. కూలీ నాలీ చేసుకుని సొంత ఇంటి కలనెరవేరటం కోసం అనేక ఇబ్బందులు పడుతున్న పేదవారికి ఇటువంటి నాశిరకం ఇండ్లు కట్టబెట్టడం దారుణమన్నారు. ఇటీవల కురిసిన కొద్దిపాటి వర్షానికే జగనన్న లే అవుట్‌ల్లో నీరు నిలిచి నడిచేందుకు కూడా వీలు లేకుండా పోయిందన్నారు. పిల్లరు లేకుండా ఇండ్లు నిర్మించటం విడ్డూరంగా ఉందన్నారు. వెంటనే అధికారులు స్పందించి ఈ నిర్మాణాలపై విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు షేక్.ఆలియా, సుందర్‌రామిరెడ్డి, కరీం, షాకీర్, వెంకటరమణయ్య, రేవంత్, మస్తాన్, సూరి, సౌమ్య, తదితరులు పాల్గొన్నారు.

## బెంగుళూరు ఎసిపిని సత్కరించిన టిడిపి నేత



**బుచ్చి జులై 30 ప్రభాతవార్త** పవిత్ర పుణ్య క్షేత్రమైన జొన్నవాడలో ని శ్రీమల్లికార్జున స్వామి కామాక్షితాయిని బెంగుళూరు అడిషనల్ కమీషనర్ ఆఫ్ పోలీస్ ముప్వా చంద్రశేఖర్ దం పతులు దర్శించుకున్నారు. టిడిపి బిసిసెల్ రాష్ట్ర ఉపాధ్యాక్షులు ధర్మవరం సుబ్బారావు ఎసిపికి శాలువాలు కప్పి పుష్పగుచ్చాలు అందజేశారు. ఆయనతోపాటు ధర్మవరం గణేష్‌కుమార్ ఉన్నారు.